

గవర్నర్ జిష్ణుదేవ్‌తో కళాశాల యువ వైద్యులు

యువ డాక్టర్లు ఆదర్శంగా నిలవాలి

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

బిట్స్‌పిలానీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని వైద్య విద్య దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఆర్మీ డెంటల్ సైన్సెస్ కళాశాల 19వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ యువ డాక్టర్లు పేదలకు ఉచితంగా సేవలను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎండీఎస్ విద్యార్థికి పాట్రన్స్ రోలింగ్ ట్రోఫీ, దక్షిణ్ భారత్ ఏరియాను పిరియాడోంటిక్స్ విభాగం నుంచి డాక్టర్ సురభి భదౌరియాకు ప్రదానం చేశారు. ఉత్తమ ఆల్‌రౌండ్ విద్యార్థిగా డాక్టర్ థెరిస్సా గ్రెగొరీ.. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రోలింగ్ ట్రోఫీని గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువ దంతవైద్యులకు అవార్డులు, డిగ్రీలు గవర్నర్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, జనరల్ ఆఫీసర్ కమాండింగ్, తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా(టాసా) చైర్మన్ డాక్టర్ మమతా కౌశిక్, ఆర్మీదంత వైద్య కళాశాలల అధ్యాపకులు, ఆర్మీ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దార్శనికుడు రాజీవ్ గాంధీ



విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీధర్‌బాబు, వీహెచ్ తదితరులు

ఉప్పల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ ఆవశ్యకతను దశాబ్దాల క్రితమే గుర్తించిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ భారతదేశ దార్శనికుడని రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉప్పల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ త్వరలోనే అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మించబోయే మరో అత్యాధునిక స్టేడియానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఉప్పల్ స్టేడియానికి రాజీవ్‌గాంధీ పేరు పెట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఏఐసీసీ కో-ఆర్డినేటర్ అంబర్‌పేట్ శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ పాల్గొన్నారు.

● ప్రొటోకాల్ వివాదం... స్పీకర్‌కు ఫిర్యాదు

తన నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న కార్యక్రమానికి తనను ఆహ్వానించక పోవడాన్ని నిరసిస్తూ స్థానిక ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. హెచ్‌సీఏ రూపొందించిన ఆహ్వాన పత్రికలో తన పేరు లేకపోవడాన్ని ఆయన ఆక్షేపించారు. కాగా, నిర్వాహకులు హడావిడిగా శిలా ఫలకంపై ఎమ్మెల్యే పేరును చేర్చి ఆవిష్కరణకు సిద్ధం చేయడంతో గొడవ సద్దుమణిగింది.

అంతరంగాలు.. అనంతరంగాలు పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మీనారాయణ

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవయిత్రి, జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి రచించిన 'అంతరంగాలు.. అనంతరంగాలు' పుస్తకాన్ని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జేడీ ఫౌండేషన్ చైర్మన్ వీవీ లక్ష్మీనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. బంజారాహిల్స్‌లోని జేడీ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన అనుభవాలు భావితరాలకు అందించేందుకు పుస్తక రచన దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు మార్కులతో కూడిన విద్య కంటే విలువలతో కూడిన విద్య నేర్పించాలని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సామాజిక విశ్లేషకురాలు అనంతలక్ష్మి, ఎంఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రీషిన్ రాకేష్‌కు జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్



హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర విద్యార్థి గ్రీషిన్ రాకేష్ అరుదైన ఘనత సాధించాడు. జాతీయస్థాయిలో నిర్వహించిన అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను ఆయన సాధించారు. ప్రపంచంలో వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా ఘనత వహించిన నీలకంఠ భాను ఆధ్వర్యంలో ఇటీవల జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను నిర్వహించారు. ఇందులో దేశంలోని 750 నగరాల నుంచి 6వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. కాగా, ఫైనల్ రౌండులో ఇచ్చిన సమయంలోగా 150కి పైగా ప్రశ్నలకు సమాధానాలిచ్చిన రాకేష్ చాంపియన్‌గా నిలిచాడు. కాగా, 2020 మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ నీలకంఠ భాను మాట్లాడుతూ.. ఈ చాంపియన్‌షిప్ సాయంతో మేం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్ల గలిగామని అన్నారు.

త్వరలో నిమ్స్‌లో 'నాట్' పరీక్ష

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ బ్లడ్‌బ్యాంక్ సెంటర్‌లో నాట్ (న్యూక్లియిక్ యాసిడ్స్ యాంప్లిఫికేషన్ టెక్నాలజీ) ఆధునిక పరీక్ష విధానాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నగరి తెలిపారు. బ్లడ్‌బ్యాంక్ సెంటర్ ఆధ్వర్యంలో 'నాట్ ద్వారా మెరుగైన స్ర్కీనింగ్, సురక్షిత రక్తాన్ని అందించడం' అంశంపై శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్లడ్‌సెంటర్ విభాగం అధిపతి డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. దాతల నుంచి సేకరించిన రక్తాన్ని నాట్ విధానంలో పరీక్షించి 10 నుంచి 15 రోజుల్లోనే ఫలితాలను రాబట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్, ప్రొఫెసర్ శాంతి, వైద్యులు, బ్లడ్‌బ్యాంక్ సెంటర్, నర్సింగ్ సిబ్బంది, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాలిచ్చి జీవితాల్లో వెలుగులు నింపండి

● తొలగించిన ఆర్టీసీ కార్మికుల విన్నపం


ఆర్టీసీలో తొలగించిన ఉద్యోగులు, కార్మికులు

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో చేసిన చిన్నచిన్న పొరపాట్లు, తప్పులకు ఉద్యోగాల నుంచి తొలగించారని, మన్నించి తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకుని మా జీవితాల్లో వెలుగులు నింపాలని టీజీఎస్‌ఆర్టీసీ తొలగించిన ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో చిన్న తప్పుల కారణంగా సుమారు 491 మందిని ఆర్టీసీ నుంచి తొలగించారని, తమ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమించిందని తెలిపారు. అన్ని వివరాలు పరిశీలించి 135 మందిని విధుల్లోకి తీసుకున్నారని, మిగతా వారిని సైతం ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన సంజయ్, డి.రాంబాబు, రాంచందర్‌యాదవ్, ఆంజనేయులు, శ్రీనివాసరావు, వాసుతోపాటు తొలగించబడిన ఆర్టీసీ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ పార్కింగ్‌తో ఇబ్బందులు

● ఫిర్యాదులకు స్పందించని అధికారులు

● ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఎర్రగడ్డ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని కల్యాణ్‌నగర్ వెంచర్-3లో వాహనాల అక్రమ పార్కింగ్‌తో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. కొంత కాలంగా కాలనీలోని ఫెస్టివల్ పార్క్, భార్గవి ఆస్పత్రి, శ్రీరాంనగర్ దిగువ ప్రాంతాలు తదితర రోడ్లపై ట్రావెల్స్ ట్యాక్సీ డ్రైవర్లు తమ వాహనాలను పార్క్ చేస్తున్నారు. రాత్రి సమయంలోనే కాకుండా పగలు సైతం వాహనాలను పార్క్ చేస్తుండడం వల్ల తమ నివాసాల్లోకి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

కాలనీలోని పలు రోడ్లలో ఇరువైపులా వాహనాలను పార్క్ చేస్తుండడం వల్ల కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల వెనుక కొందరు మద్యం తాగడం, పేకాట ఆడడం, డ్రగ్స్ తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని చెబుతున్నారు. గతంలో ఇక్కడ గంజాయి వినియోగిస్తూ కొందరు పట్టుబడిన విషయాన్ని వారు గుర్తుచేస్తున్నారు. ట్రావెల్స్ వాహనాలను నిత్యం ఇక్కడ నిలపడంతో పాటు కొందరు పాడైపోయిన తమ వాహనాలను ఇక్కడే వదిలేస్తున్నారు. ఆ వాహనాలను ఎప్పటికీ అక్కడి నుంచి తీయకపోతుండటంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.


కాలనీలోని భార్గవి ఆస్పత్రి ప్రాంతంలో పార్క్ చేసిన వాహనాలు


ఫెస్టివల్ పార్క్ ప్రాంతంలో పార్క్ చేసిన వాహనాలు

కాలనీవాసులతో కలిసి ధర్నా చేస్తాం



అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎంతో కాలంగా ఇక్కడ ట్రావెల్స్, ట్యాక్సీ డ్రైవర్లు వాహనాలను పార్కింగ్ చేస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులతో మొరపెట్టుకున్నా ఎలాంటి ఉపయోగం లేదు. అధికారులు స్పందించకుంటే కాలనీవాసులతో కలిసి ధర్నా చేస్తాం.

- నాగళ్ల నర్సింహారావు,
కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

క్రైం పోలీసులు దృష్టి సారించాలి



వాహనాల అక్రమ పార్కింగ్ మూలంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. కాలనీవాసులు తమ ఇళ్లలోకి వెళ్లేందుకు ఇతర రోడ్లను వెతుక్కోవాల్సి వస్తోంది. ట్రాఫిక్ పోలీసులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పార్కింగ్ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో క్రైం పోలీసులు సైతం దృష్టి సారించాలి.

- బీవీఎస్ చౌదరి, స్థానికుడు

ఐమ్యాక్స్‌లో 'రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్' ప్రారంభం

హైదరాబాద్‌సిటీ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): జాతీయ, అంతర్జాతీయ చిత్రాలతో పాటు స్థానిక చిత్రాలకు సైతం భాగం కల్పిస్తూ మూడు రోజుల పాటు నిర్వహించనున్న రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్ శుక్రవారం ప్రారంభమైంది. ఐమ్యాక్స్ ప్రాంగణంలో ప్రసాద్ మల్టీప్లెక్స్ అధినేత రమేష్ ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లెగసీ టాక్స్ కింద అలనాటి 'మిస్సమ్మ' చిత్రంను ప్రదర్శించారు. తొలిసారిగా రెడ్‌లారీ ఫిలిం ఫెస్టివల్‌ను ముంబైలో గత సంవత్సరం నిర్వహించామని, ఈ సారి హైదరాబాద్‌లో ఫిలిం ఫెస్ట్ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెడ్‌లారీ ప్యారలల్ వెర్స్ పేరిట నిర్వహించనున్న ఫెస్ట్‌లో 70కు పైగా చిత్రాలను ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

రోడ్డుపై కూలిన భారీ వృక్షం

బంజారాహిల్స్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్‌లో భారీ వృక్షం నేలకూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. వివరాలు ఇలా.. గౌతమ్‌నగర్ కమ్యూనిటీహాల్ వద్ద ఉన్న భారీ వృక్షం శుక్రవారం మధ్యాహ్నం హఠాత్తుగా నేలకొరిగింది. కొమ్మలు వైర్ల మీద పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయి. స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తం చేసి కూలిన చెట్టును తొలగించే ప్రక్రియ చేపట్టారు. సుమారు మూడు గంటల అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించి వర్గీకరణ

● ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

● మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్

● న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు వెల్లడి


మాట్లాడుతున్న హర్షకుమార్

పంజాగుట్ట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఏపీ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో గతంలో చేసిన వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించి వర్గీకరణ చేస్తున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా పోరాటాలు, ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయని, అయితే వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని గతంలో సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అందరి కన్నా ఎక్కువగా మాదిగలే రిజర్వేషన్ ఫలాలు పొందారని, అన్ని రంగాల్లో వారే ముందున్నారని ఆయన వెల్లడించారు. దళితుల్లో అనేక కులాలున్నాయని.. ఒక కులాన్ని కలపాలన్నా, తేసివేయాలన్నా పార్లమెంటులో మూడో వంతు మెజారిటీతో ఆమోదించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతిలో ఈ నెల 23న నిర్వహించనున్న మాల సింహగర్జన సభకు మొదట అనుమతి ఇచ్చి తరువాత రద్దు చేశారని, మాల సామాజికవర్గం నేతలు ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుంటున్నారని హర్షకుమార్ వెల్లడించారు. పరిస్థితి ఇలానే ఉంటే వచ్చే ఎన్నికల్లో మాలల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణపై త్వరలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఫికస్ గార్డెన్ అభివృద్ధిపై కమిషనర్ దృష్టి


ఫికస్ గార్డెన్‌లో పర్యటించిన అనంతరం సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్ ఇలంబరిది

బంజారాహిల్స్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 51లో ఫికస్ గార్డెన్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరిది యూబీడీ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జోనల్ కమిషనర్, యూబీడీ అడిషనల్ కమిషనర్, హార్టికల్చర్, డిప్యూటీ కమిషనర్‌లతో కలిసి గార్డెన్‌ను సందర్శించారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సుందరీకరణ పనులను పరిశీలించి గార్డెనింగ్‌లో అనుభవం ఉన్న ఆర్కిటెక్‌తో ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దుర్గం చెరువు పైభాగాన ఉన్న నేపథ్యంలో అటు వైపు నుంచి ఫార్మేషన్ రోడ్డు కాంపౌండ్ వాల్‌తో పాటు గేటు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు నంబర్ 47 వైపు సైతం గేటు ఏర్పాటు చేయాలన్నారు. పార్కును అభివృద్ధి చేసిన తర్వాత నిర్వహణ బాధ్యతలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు లేదా వాకర్స్ అసోసియేషన్‌కు అప్పగించాలని సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, యూబీడీ అడిషనల్ కమిషనర్ సుభద్ర దేవి, శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, హార్టికల్చర్ అధికారులు సునంద, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో పీడియాట్రిక్ న్యూరాలజీ యూనిట్ ప్రారంభం


న్యూరాలజీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ న్యూరాలజీ విభాగం మిలీనియం బ్లాక్ మొదటి అంతస్తులో అధునాతన పీడియాట్రిక్ న్యూరాలజీ, ఎపిలెప్సీ పర్యవేక్షణ యూనిట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు మొయినాబాద్‌లోని రోటరీ క్లబ్, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ విరాళం ఇచ్చాయి. మూర్ఛ, ఇతర సాధారణ న్యూరోలాజికల్ రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలకు 'పీడియాట్రిక్, ఎపిలెప్సీ పర్యవేక్షణ యూనిట్' సేవలు అందిస్తుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేనియల్ హిమెల్స్ పాచ్, సురేంద్ర పాల్ సింగ్, శరత్ చౌదరి, వైద్యులు రాంప్రసాద్ అమరేయ రావు మాలెంపాటి, సూర్యప్రభ పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యలపై విద్యార్థుల నిరసన


విద్యార్థులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

బోరబండ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): వసతిగృహంలో సమస్యలపై ఎస్పీఆర్ హిల్స్ ఆరోగ్యనగర్‌లోని గిరిజన విద్యార్థులు శుక్రవారం రాత్రి నిరసన తెలిపారు. పురుగులు పట్టిన అన్నం పెడుతున్నారంటూ రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేశారు. విద్యార్థుల నిరసనతో ఎస్పీఆర్ హిల్స్ ప్రాంతంలో కొద్దిసేపటి వరకు వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న బోరబండ పోలీసులు హాస్టల్ వద్దకు వెళ్లి విద్యార్థులను శాంతింపజేశారు. హాస్టల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోందని బీజేపీ బోరబండ డివిజన్ అధ్యక్షుడు కొత్త వెంకటేష్ విమర్శించారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి హాస్టల్‌కు చేరుకొని విద్యార్థులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఫోన్ చేసి విద్యార్థులతో మాట్లాడించారు. అనంతరం కార్పొరేటర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఉరేసుకుని బాలిక ఆత్మహత్య

బోరబండ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బాలిక ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బంజారానగర్ బస్తీలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారానగర్‌లోని ఓ ఇంట్లో ముగ్గురు పిల్లలతో కలిసి మహిళ నెల రోజులుగా అద్దెకు ఉంటోంది. చాలా కాలంగా ఆమె భర్తకు దూరంగా ఉంటుంది. తల్లిదండ్రులు దూరంగా ఉండటం వల్ల పెద్ద కూతురు (16) మానసిక ఒత్తిడితో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ షేక్ నాగుల్ మీరా తెలిపారు.

లిఫ్ట్ గుంతలో పడి యువకుడి మృతి

బంజారాహిల్స్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంతలో పడి యువకుడు మృతిచెందిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మహారాష్ట్రకు చెందిన వికాస్ బాబురావు (20) తన బంధువు సుధాకర్ రామ్‌తో కలిసి గురువారం ఉదయం హైదరాబాద్ వచ్చాడు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లోని సాగర్ సొసైటీలో నిర్మాణంలో ఉన్న భవనంలో కూలి పని చేసేందుకు ఒప్పుకున్నాడు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేసిన వికాస్ రాత్రి సుధాకర్‌తో కలిసి మద్యం తాగాడు. అనంతరం పనిచేస్తున్న భవనంలోని రెండో ఫ్లోర్‌లో నిద్రపోయాడు. అయితే అర్ధరాత్రి దాటిన తర్వాత టాయిలెట్ కోసం వెళ్లే క్రమంలో అతడు లిఫ్ట్ కోసం తీసిన గుంతలో పడి మృతిచెందాడు. శుక్రవారం ఉదయం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

బోరబండ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ గేమింగ్, సట్టా బెట్టింగ్‌తో పలువురిని మోసం చేస్తున్న ఐదుగురు అంతర్జాతీయ బెట్టింగ్ ముఠా సభ్యులను మధురానగర్ పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ సెంట్రల్ జోన్ బృందం అరెస్టు చేసింది. కుమురంభీం జిల్లాకు చెందిన వడ్రంగి పనిచేసే సోనులే శ్రీకాంత్, గుర్లే హరీష్, గుర్లే సతీష్ కుమార్, సోనులే తిరుపతి, ఆడె వినోద్ ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలోని శ్రీదివ్య ఎన్‌క్లేవ్‌లో ఉంటూ ఆన్‌లైన్ విధానంలో బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. త్రికాల్ మట్కా పేరుతో యూట్యూబ్ ఛానల్ సృష్టించిన నిందితులు మొదట్లో కొంత డబ్బు వచ్చేలా చేసి ఆకర్షిస్తారు. దీంతో అధిక మొత్తంలో డబ్బు పెట్టి బెట్టింగ్ ఆడేలా చేసి మోసం చేస్తారు. ఐదుగురిని అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్ కోసం వినియోగించే మూడు మ్యాక్ పుస్తకాలు, రెండు ప్రింటర్లు, ఒక ట్యాబ్, 50 సట్టా-మట్కా బెట్టింగ్ కరపత్రాలు, మూడు బెట్టింగ్ చార్ట్‌లు, 18 మొబైల్స్, రూ.1.55 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

బేగంపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు టి.శ్రీహరి, డి.వి.నరేందర్‌రావు, తాళ్ల రాజయ్య, ఆరిఫ్, శ్రీనివాస్‌గౌడ్ సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు ఆదరించరు

● టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ

బేగంపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని.. కేటీఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు ఆదరించరని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా.కోట నీలిమ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సొమ్ముకు జవాబుదారీతనం లేకుండా వ్యవహరించారని విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదనడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. ఒక పథకం ప్రకారం బీఆర్ఎస్ బీజేపీకి దగ్గరవుతుందనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీజేపీకి మద్దతుగా నిలిచిన విషయం ప్రజలు మర్చిపోలేదన్నారు. 15 నెలలుగా ప్రజలకు కనిపించని కేసీఆర్ ప్రజాపాలన గురించి మాట్లాడడం విడ్డూరమని నీలిమ పేర్కొన్నారు.


ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి, దివ్య


ప్రజావాణికి 298 అర్జీలు

బేగంపేట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 298 అర్జీలు వచ్చాయి. ప్రజావాణి ఇన్‌చార్జి డా. చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు 43, విద్యుత్‌కు 25, రెవెన్యూకు 56, ఇందిరమ్మ ఇళ్ల కోసం 106, ఇతర శాఖలకు 88 అర్జీలు వచ్చినట్లు ప్రజావాణి అధికారులు తెలిపారు.


వర్సిటీ బ్రోచర్‌ను చూపిస్తున్న ప్రకాష్‌భాయ్ పటేల్ తదితరులు

సంకల్‌చంద్ పటేల్ వర్సిటీ రీజనల్ కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నిరుపేద విద్యార్థులకు కెరీర్ కన్సల్టింగ్, సమగ్ర విద్యనందించేందుకు కృషి చేస్తామని సంకల్‌చంద్ పటేల్ యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రకాష్‌భాయ్ పటేల్ పేర్కొన్నారు. గుజరాత్‌కు చెందిన సంకల్‌చంద్ పటేల్ యూనివర్సిటీ (ఎస్‌పీయూ) దక్షిణ భారత ప్రాంతీయ కార్యాలయాన్ని జూబ్లీహిల్స్‌లో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య సంబంధిత ప్లేస్‌మెంట్ సాయం కోసం దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు ఈ కార్యాలయం ఓ వేదిక అన్నారు. గుజరాత్‌లో విద్య, ఆరోగ్య సంరక్షణ కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, తమ యూనివర్సిటీ విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి పీహెచ్‌డీ వరకు ఫిలాంత్రోఫిక్, సమగ్ర విద్యను అందిస్తున్నామన్నారు. నగర విద్యార్థులకు తక్కువ ఖర్చుతో మెరుగైన విద్యనందించేందుకు ముందుకు వచ్చామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్‌పీయూ ప్రొవోస్ట్ ప్రఫుల్‌కుమార్ ఉదానీ, రిజిస్ట్రార్ పరిమల్ త్రివేది, ఎస్‌పీసీఈ ప్రిన్సిపాల్ పీజే పటేల్ తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ జిష్ణుదేవ్‌తో కళాశాల యువ వైద్యులు

యువ డాక్టర్లు ఆదర్శంగా నిలవాలి

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

బిట్స్‌పిలానీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని వైద్య విద్య దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఆర్మీ డెంటల్ సైన్సెస్ కళాశాల 19వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ యువ డాక్టర్లు పేదలకు ఉచితంగా సేవలను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎండీఎస్ విద్యార్థికి పాట్రన్స్ రోలింగ్ ట్రోఫీ, దక్షిణ్ భారత్ ఏరియాను పిరియాడోంటిక్స్ విభాగం నుంచి డాక్టర్ సురభి భదౌరియాకు ప్రదానం చేశారు. ఉత్తమ ఆల్‌రౌండ్ విద్యార్థిగా డాక్టర్ థెరిస్సా గ్రెగొరీ.. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రోలింగ్ ట్రోఫీని గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువ దంతవైద్యులకు అవార్డులు, డిగ్రీలు గవర్నర్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, జనరల్ ఆఫీసర్ కమాండింగ్, తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా(టాసా) చైర్మన్ డాక్టర్ మమతా కౌశిక్, ఆర్మీదంత వైద్య కళాశాలల అధ్యాపకులు, ఆర్మీ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దార్శనికుడు రాజీవ్ గాంధీ



విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీధర్‌బాబు, వీహెచ్ తదితరులు

ఉప్పల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ ఆవశ్యకతను దశాబ్దాల క్రితమే గుర్తించిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ భారతదేశ దార్శనికుడని రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉప్పల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ త్వరలోనే అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మించబోయే మరో అత్యాధునిక స్టేడియానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఉప్పల్ స్టేడియానికి రాజీవ్‌గాంధీ పేరు పెట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఏఐసీసీ కో-ఆర్డినేటర్ అంబర్‌పేట్ శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ పాల్గొన్నారు.

● ప్రొటోకాల్ వివాదం... స్పీకర్‌కు ఫిర్యాదు

తన నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న కార్యక్రమానికి తనను ఆహ్వానించక పోవడాన్ని నిరసిస్తూ స్థానిక ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. హెచ్‌సీఏ రూపొందించిన ఆహ్వాన పత్రికలో తన పేరు లేకపోవడాన్ని ఆయన ఆక్షేపించారు. కాగా, నిర్వాహకులు హడావిడిగా శిలా ఫలకంపై ఎమ్మెల్యే పేరును చేర్చి ఆవిష్కరణకు సిద్ధం చేయడంతో గొడవ సద్దుమణిగింది.

అంతరంగాలు.. అనంతరంగాలు పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మీనారాయణ

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవయిత్రి, జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి రచించిన 'అంతరంగాలు.. అనంతరంగాలు' పుస్తకాన్ని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జేడీ ఫౌండేషన్ చైర్మన్ వీవీ లక్ష్మీనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. బంజారాహిల్స్‌లోని జేడీ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన అనుభవాలు భావితరాలకు అందించేందుకు పుస్తక రచన దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు మార్కులతో కూడిన విద్య కంటే విలువలతో కూడిన విద్య నేర్పించాలని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సామాజిక విశ్లేషకురాలు అనంతలక్ష్మి, ఎంఎల్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రీషిన్ రాకేష్‌కు జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్



హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర విద్యార్థి గ్రీషిన్ రాకేష్ అరుదైన ఘనత సాధించాడు. జాతీయస్థాయిలో నిర్వహించిన అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను ఆయన సాధించారు. ప్రపంచంలో వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా ఘనత వహించిన నీలకంఠ భాను ఆధ్వర్యంలో ఇటీవల జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను నిర్వహించారు. ఇందులో దేశంలోని 750 నగరాల నుంచి 6వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. కాగా, ఫైనల్ రౌండులో ఇచ్చిన సమయంలోగా 150కి పైగా ప్రశ్నలకు సమాధానాలిచ్చిన రాకేష్ చాంపియన్‌గా నిలిచాడు. కాగా, 2020 మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ నీలకంఠ భాను మాట్లాడుతూ.. ఈ చాంపియన్‌షిప్ సాయంతో మేం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్ల గలిగామని అన్నారు.

త్వరలో నిమ్స్‌లో 'నాట్' పరీక్ష

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ బ్లడ్‌బ్యాంక్ సెంటర్‌లో నాట్ (న్యూక్లియిక్ యాసిడ్స్ యాంప్లిఫికేషన్ టెక్నాలజీ) ఆధునిక పరీక్ష విధానాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నగరి తెలిపారు. బ్లడ్‌బ్యాంక్ సెంటర్ ఆధ్వర్యంలో 'నాట్ ద్వారా మెరుగైన స్క్రీనింగ్, సురక్షిత రక్తాన్ని అందించడం' అంశంపై శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్లడ్‌సెంటర్ విభాగం అధిపతి డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. దాతల నుంచి సేకరించిన రక్తాన్ని నాట్ విధానంలో పరీక్షించి 10 నుంచి 15 రోజుల్లోనే ఫలితాలను రాబట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్, ప్రొఫెసర్ శాంతి, వైద్యులు, బ్లడ్‌బ్యాంక్ సెంటర్, నర్సింగ్ సిబ్బంది, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాలిచ్చి జీవితాల్లో వెలుగులు నింపండి

● తొలగించిన ఆర్టీసీ కార్మికుల విన్నపం



ఆర్టీసీలో తొలగించిన ఉద్యోగులు, కార్మికులు

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో చేసిన చిన్నచిన్న పొరపాట్లు, తప్పులకు ఉద్యోగాల నుంచి తొలగించారని, మన్నించి తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకుని మా జీవితాల్లో వెలుగులు నింపాలని టీజీఎస్‌ఆర్టీసీ తొలగించిన ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో చిన్న తప్పుల కారణంగా సుమారు 491 మందిని ఆర్టీసీ నుంచి తొలగించారని, తమ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమించిందని తెలిపారు. అన్ని వివరాలు పరిశీలించి 135 మందిని విధుల్లోకి తీసుకున్నారని, మిగతా వారిని సైతం ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన సంజయ్, డి.రాంబాబు, రాంచందర్‌యాదవ్, అంజనేయులు, శ్రీనివాసరావు, వాసుతోపాటు తొలగించబడిన ఆర్టీసీ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వసూళ్లే లక్ష్యం

- ఆస్తిపన్ను వసూళ్లలో వేగం పెంచిన అధికారులు
- దగ్గర పడుతున్న గడువు
- ముగియనునన ఆర్థిక సంవత్సరం
- జంట సర్కిళ్లపై దృష్టి

సికింద్రాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఆర్థిక సంవత్సరం ముగియడానికి కొద్ది రోజులు మాత్రమే ఉండడంతో జీహెచ్‌ఎంసీ బేగంపేట్, సికింద్రాబాద్ జంట సర్కిళ్లు ఆస్తిపన్ను వసూలును వేగవంతం చేశాయి. తమ పరిధిలోని ఆస్తి పన్ను మదింపుదారులు, బకాయిదారుల నుంచి పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది శ్రమిస్తున్నారు.

వంద కోట్ల లక్ష్యాన్ని చేరుకునే దిశగా

ఉపకమిషనర్ సమ్మయ్య నేతృత్వంలో బేగంపేట్ సర్కిల్ చరిత్రలో తొలిసారిగా వంద కోట్ల ఆస్తిపన్ను వసూలు చేసి సరి కొత్త రికార్డు సృష్టించే దిశగా అధికారులు, ఉద్యోగులు ముమ్మరంగా పని చేస్తున్నారు. గత ఏడాది రూ. 98 కోట్లు ఆస్తిపన్ను వసూలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గురువారం వరకు రూ. 78 కోట్లు వసూలు చేశారు. పన్ను వసూలుకు కొద్దిరోజులు మాత్రమే ఉండడంతో వంద కోట్ల టీట్‌ను సాధించాలన్న పట్టుదలతో బేగంపేట్ సర్కిల్ యంత్రాంగం నిమగ్నమైంది. సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ సూచనల మేరకు బేగంపేట్ సర్కిల్ ఉపకమిషనర్ సమ్మయ్య పర్యవేక్షణలో ముగ్గురు వాల్యుయేషన్ అధికారులు, 16 మంది బిల్ కలెక్టర్లు, 8 మంది ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు ఆస్తి పన్ను వసూలును వేగవంతం చేశారు. లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో గత ఏడాది 72వేల ఆస్తులకు మరో 1,000ఆస్తులను పన్ను చెల్లింపు జాబితాలోకి తీసుకొచ్చారు. రూ.5లక్షలకు పైగా పన్ను బకాయి ఉన్న 30మందికి నోటీసులు జారీ చేయగా, కొందరు పన్ను చెల్లించగా, మరి కొందరు తుది గడువులోపు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

సికింద్రాబాద్ సర్కిల్‌లో పాతిక కోట్లు..

జంట సర్కిళ్లలోని సికింద్రాబాద్ సర్కిల్ ఈ ఆర్థిక సంవత్సరం పాతిక కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు చేయాలనే దిశగా పయనిస్తోంది. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు అధికంగా ఉన్న సికింద్రాబాద్ సర్కిల్‌లో గతేడాది 26 కోట్ల మేరకు ఆస్తిపన్ను వసూలైంది. ఈ ఏడాది 25.5కోట్ల లక్ష్యాన్ని ఉన్నతాధికారులు నిర్దేశించారు. గురువారం నాటికి రూ. 21కోట్లు వసూలు చేశారు. సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ సూచనల మేరకు సికింద్రాబాద్ సర్కిల్ ఉపకమిషనర్ డి.సుభాష్‌రావు నేతృత్వంలో ఇద్దరు వాల్యుయేషన్ అధికారులు, 10 మంది బిల్ కలెక్టర్లు, 5 మంది ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు ఆస్తిపన్ను వసూలను ముమ్మరం చేశారు. లక్ష్యాన్ని చేరుకునే దిశలో భాగంగా గత ఏడాది 55వేల మేరకు ఉన్న ఆస్తులకు అదనంగా 800 వరకు కొత్తగా ఆస్తులను పన్ను పరిధిలోకి తీసుకువచ్చారు.



ఆస్తిపన్ను వసూలులో నిమగ్నమైన కంటోన్మెంట్ అధికారులు



సకాలంలో ఆస్తిపన్ను చెల్లించాలంటూ ఆటో ద్వారా ప్రచారం

కంటోన్మెంట్‌లో ప్రత్యేక కౌంటర్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రధాన కార్యాలయంతోపాటు ఏరియాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆస్తి పన్ను వసూలు కోసం నేరుగా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. శుక్రవారం తిరుమలగిరిలోని మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి, పౌరుల నుంచి ఆస్తిపన్ను వసూలు చేశారు.

రూ. 32 కోట్ల ఆస్తిపన్ను వసూలే లక్ష్యం

కేంద్ర రక్షణ శాఖ పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు గతేడాది రూ. 30కోట్లు ఆస్తిపన్ను రాబడి సాధించింది. ఈ ఏడాది రూ. 32కోట్లు వసూలు చేయాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ కార్య నిర్వహణాధికారి డి.మధుకర్ నాయక్ స్వీయ పర్యవేక్షణలో ప్రత్యేక కార్యచరణ రూపొందించి, అమలులోకి తెచ్చారు. శుక్రవారం నుంచి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి, మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాల్‌లో కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈనెల 22న తిరుమలగిరి టీచర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో, సంచారపురి కాలనీ పార్కులో, 23వ తేదీన తిరుమలగిరి ఆషా ఆఫీసర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో, 27, 28వ తేదీల్లో బోయినపల్లి చిన్నతోకట్ట కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ఆటో ద్వారా ఏరియాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

ఆస్తిపన్ను.. నీటి బిల్లుల వసూలుపై దృష్టి

ఆర్థిక సంవవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆస్తిపన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాం. గత ఏడాది కంటే అధిక మొత్తం వసూలు చేసేందుకు అధికారులు, సిబ్బంది శ్రమిస్తున్నారు. ఆస్తిపన్నుతో పాటు మంచినీటి బిల్లుల వసూలు, నీటి కనెక్షన్లు తీసుకోవడం, నల్లా బిల్లులు చెల్లించడం తదితర అంశాల గురించి కూడా పౌరులకు వివరిస్తున్నాం. పౌరులు కూడా తమకు సహకరించాలి. సకాలంలో ఆస్తిపన్ను, నీటి బిల్లులు చెల్లించాలని కోరుతున్నాం.

- మధుకర్ నాయక్, సీఈఓ కంటోన్మెంట్

సర్దార్ పటేల్ కళాశాలలో సమస్వయ 2025



కార్యక్రమంలో మాట్లాడుతున్న శేఖర్ కమ్ముల

పద్మారావునగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో శుక్రవారం పలు కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో సమస్వయ-2025 పేరుతో నిర్వహించిన రెండు రోజుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ దర్శకులు శేఖర్ కమ్ముల కళాశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమానికి హాజరుకావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా కళాశాల యాజమాన్యం శేఖర్ కమ్ములను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ హరినాథ్‌రెడ్డి, కార్యదర్శి జీ.వి.రంగారెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డా.హేమలత, వైస్ ప్రిన్సిపాల్ డా.అమరనాథశర్మ, పరిపాలనా అధికారి రాహుల్ యాదవ్, ఎంబీఏ డైరెక్టర్.డా.అనుపయాదవ్, హెచ్‌ఓడీ పల్లవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే ఆస్పత్రిలో మెరుగైన వైద్యానికి కృషి



డా. నిర్మల రాజారాంని సత్కరిస్తున్న యుగంధర్

చిలకలగూడ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): లాలాగూడ కేంద్రీయ రైల్వే ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలా అందజేయడానికి చర్యలు చేపడుతున్నట్టు ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరక్టర్ డాక్టర్ నిర్మల రాజారాం తెలిపారు. ఇటీవల ఆస్పత్రిలో సిటీ స్కాన్, ఔషధ మొక్కల పార్కు, పార్కింగ్ సౌకర్యం కల్పించిన సందర్భం పురస్కరించుకొని శనివారం ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్ ఫెడరేషన్ ప్రతినిధులు ఆస్పత్రిలో ఆమెని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించా రు. డాక్టర్. నిర్మల రాజారాం మాట్లాడుతూ.. 20 ప్రత్యేక వార్డులు, తగినన్ని వీల్‌చైర్స్, స్ట్రెచర్స్ ఏర్పాటుకు చర్యలు చపడుతున్నట్టు ద.మ.రైల్వే. జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ లాంఛనంగా ప్రారంభించనున్నట్టు వివరించారు. రైల్వే కార్మికులు, ఉద్యోగులు పదవీ విరమణ చేసిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఆర్‌ఆర్ఫ్ జోనల్ కార్యదర్శి పి.యుగంధర్, చైర్మన్ జి.సూర్యనారాయణ మూర్తి, నర్సింగ్‌రావు, బాల్‌రెడ్డి, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

'కేటీఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు ఆదరించరు'

బేగంపేట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు విసిగి పోయారని.. కేటీఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు ఆదరించరని ఏఐసీసీ సభ్యురాలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా.కోట నీలిమ విమర్శించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ప్రకటనను శుక్రవారం విడుదల చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సొమ్ముకు జవాబుదారి తనం లేకుండా వ్యవహరించారని విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ప్రత్యక్షంగా బీజేపీకి మద్దతుగా నిలిచిన విషయం ప్రజలు మరచిపోలేదన్నారు. 15 నెలలుగా ప్రజలకు కనబడని కేసీఆర్ ప్రజాపాలన గురించి మాట్లాడడం విడ్డూరమ్నారు.

ఆన్‌లైన్ గేమ్స్, డ్రగ్స్‌కి బానిస కావద్దు

అడ్డగుట్ట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ప్రాణాంతకమైన డ్రగ్స్‌కు బానిస కావద్దని తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ సూచించారు. శుక్రవారం రాత్రి తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్ నిలయం అంబేద్కర్‌నగర్ బస్తీలో మాదక ద్రవ్యాలు, ఆన్‌లైన్ గేమ్స్ యువత బానిస కావద్దని సూచించారు. కార్యక్రమంలో బస్తీ నాయకులు రౌతు రాజయ్య, వీరయ్య, రాము, రాజయ్య, జగన్నాథం, ప్రభాకర్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

● సీఎం రేవంత్‌రెడ్డికి పద్మారావు వినతి

సికింద్రాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండిలో నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల, కళాశాలల కొత్త భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో రేవంత్‌రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. తన అభ్యర్థనకు రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు పద్మారావు సికింద్రాబాద్‌లో మీడియాకు తెలిపారు.

'సమస్య పరిష్కారానికి కృషి'

మారేడుపల్లి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సీఎస్‌ఐ వెస్లీ చర్చి ప్రాంగణంలోని పాస్టర్స్ రెసిడెన్షియల్ క్వార్టర్స్‌ను పునర్నిర్మించుకోవడానికి మున్సిపల్ శాఖ నుంచి అనుమతులు ఇప్పించాలని చర్చి ప్రతినిధులు కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను పికెట్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో వెస్లీ చర్చి ఫాదర్ దేవసహాయం, ఇతర ప్రతినిధులు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో శీతలమాతకు పూజలు

రాంగోపాల్‌పేట్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని లాలాగుడి వీధిలోని శీతలమాత ఆలయంలో శీతల సప్తమి సందర్భంగా ఆరోగ్యం, రక్షణల కోసం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోలీ పండుగ తర్వాత వచ్చే సప్తమిని శీతల సప్తమి అని, అష్టమిని శీతల అష్టమి అని రెండింటిని కలిపి బసోడా అంటారు. అందువల్ల శీతల సప్తమి అని, అష్టమిని శీతల అష్టమీలు కలిసిన శుక్రవారం రాజస్థానీ మహిళలు ఉపవాసం ఉండి పోలి, పెరుగన్నం, స్వీట్లతో కూడిన చల్లటి పదార్థాలను అమ్మవారికి సమర్పించారు. శీతల దేవి వేడి సంబంధిత అనారోగ్యాలను నివారిస్తోందని శుక్రవారం తెల్లవారు జాము నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.

నేడు పతాంజలి ఋషి జయంతి

మారేడుపల్లి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పికెట్‌లోని శ్రీభూలక్ష్మమ్మ దేవి ఆలయ ప్రాగణంలోని శ్రీపంచ భూత శ్రీభూమేశ్వర స్వామి శివ పంచాయతన ఆలయంలో శనివారం పతాంజలి ఋషి జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ నిర్వాహకులు జెట్టి ఉమేశ్వర రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

ఎర్త్ హావర్‌పై అవగాహన

రాంగోపాల్‌పేట్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఎర్త్ హవర్‌ను పాటించి గ్లోబల్ వార్మింగ్ నుంచి బయటపడాలని మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు మక్తాల జలందర్ గౌడ్ అన్నారు. శనివారం రాత్రి 8.30 నిమిషాల నుంచి 9.30 నిమిషాల వరకు గంటసేపు ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ దీపాలు ఆర్పివేసి ఎర్త్ హవర్ జరుపుకోనున్న నేపథ్యంలో శుక్రవారం మక్తాల ఫౌండేషన్ గ్రీనరీ క్లబ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ సోమసుందరం వీధి, కళాసీగూడ, మహంకాళి స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జలందర్ గౌడ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణను సంరక్షించేందుకు ప్రతిపౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం విశ్వకర్మ సంఘం నుంచి జనరల్ బజార్ అంజలీ థియేటర్ వరకు ఎర్త్ హవర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ఎర్త్ హవర్‌ను పాటించడం వల్ల భూతాపాన్ని తగ్గించిన వారిలో భాగస్వాములమవుతామన్నారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, వెంకటేష్, నరహరి చారి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాసం' అర్హులకు అందించాలి


అడ్డగుట్ట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులకు అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షురాలు రామలీల శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. అందుకు చైర్మన్ స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతుందన్నారు. చైర్మన్‌ను కలిసిన వారిలో సేవాదళ్ బృందం వరలక్ష్మి, లలిత, మహిళా సభ్యురాళ్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

సికింద్రాబాద్/ బౌద్ధనగర్/ తిరుమలగిరి/ రాంగోపాల్‌పేట్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): లష్కర్‌లో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు 9.30 నిమిషాలకు ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు ఉదయం 8 గంటలకే చేరుకున్నారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఆల్ ది బెస్ట్ చెప్పిన ఏసీపీ శంకర్‌రాజు

ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, ఎస్సై శ్రీకాంత్ తిరుమలగిరి పీఎస్ పరిధిలోని హోలీ ఫ్యామిలీ స్కూల్‌ను సందర్శించి పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. 10 నిమిషాలు ముందుగా ఎగ్జామ్స్ సెంటర్‌కు చేరుకోవాలని, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచనలిచ్చారు.



వారాసిగూడలోని పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థులు

15 మంది గైర్హాజరు

మారేడుపల్లి: మారేడుపల్లి జోన్ పరిధిలో 31 పరీక్ష కేంద్రాల్లో 5,959 మంది పదో తరగతి పరీక్షలు రాయాల్సి ఉండగా, 5,944 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. బాలురు 2,937, బాలికలు 3,018 మంది ఉన్నారు. ఇందులో 11 మంది విద్యార్థులు, 4 విద్యార్థినులు మొత్తం 15 మంది గైర్హాజరయ్యారు. మారేడుపల్లి జోన్ పరిధిలో 120 పాఠశాలలో 31 సెంటర్లలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు మారేడుపల్లి జోన్ డిప్యూటీ ఈఓ బాలు నాయక్ పేర్కొన్నారు.

ఉగాది పంచాంగం పవిత్ర గ్రంథం



విశ్వవసు నామ సంవత్సర తెలుగు పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ బండారు దత్తాత్రేయ, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు

మారేడుపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): విశ్వవసు నామ సంవత్సర తెలుగు పంచాంగాన్ని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. సికింద్రాబాద్‌లోని కార్ఖానా సిరిపురి కాలనీలోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంచాంగాన్ని అవిష్కరించారు. అనంతరం వాసవి మాతకు పూజలు నిర్వహించారు. తక్షణ సహాయం... రక్షణ కవచం.. నినాదంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ దత్తాత్రేయ ప్రసంగిస్తూ.. ఉగాది పంచాంగం పవిత్రమైన ఒక గ్రంథమని, వాటి ఆధారంగానే సుఖ సంతోషాలు సకల కార్యక్రమాలు నిర్వహించుకుంటామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఉగాది నేపథ్యంలో తెలుగు సంవత్సరాది నూతన పంచాగాన్ని ముందస్తుగా ఆవిష్కరించినట్టు తెలిపారు. అంతకు ముందు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పి.ప్రకాష్, ప్రముఖ సభ్యులు ఎస్.ప్రకాష్‌రావు, జి.శ్రీనివాసులు, బి.ప్రకాష్, సుజాత, ఉప్పలపాటి శారద, చంద్రశేఖర్, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే గవర్నర్ బండారు దత్తాత్రేయను ఇటీవల కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్‌గా బాధ్యతులు స్వీకరించిన భానుక నర్మదా మల్లికార్జున్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు పొందారు.

ప్రజావాణికి 298 దరఖాస్తులు

బేగంపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మహాత్మాజ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 298 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి ఇన్‌చార్జి డా. చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడంతో పాటు వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు 43, విద్యుత్‌కు 25, రెవెన్యూకు 56, ఇందిరమ్మ ఇళ్ల కోసం 106, ఇతర శాఖలకు చెందిన 88 దరఖాస్తులు వచ్చినట్టు ప్రజావాణి అధికారులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం



రమేష్

అడ్డగుట్ట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి నుంచి రాపిడో బైక్‌పై వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగుట్ట వడ్డెరబస్తీకి చెందిన రమేష్ (25) ఈనెల 19న రోజు మాదిరిగా రాపిడో బైక్‌పై వెళ్లి రాత్రి వరకు ఇంటికి రాలేదు. భార్య బంధువులు, స్నేహితుల ఇళ్లలో వాకబు చేయగా ఫలితం లేకపోయింది. వెంటనే భార్య శుక్రవారం తుకారంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిలకలగూడ పరిధిలో మహిళ..



అంజలి

బౌద్ధనగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంటి నుంచి వెళ్లిన మహిళ అదృశ్యమైంది. ఎస్సై జ్ఞానేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం... మెట్టుగూడకు చెందిన సోను చౌరాసియా, అంజలి భార్యాభర్తలు. అంజలి మారేడుపల్లిలో వంట పనిమనిషిగా చేస్తోంది. ఈనెల 19న రాత్రి సోను చౌరాసియా డ్యూటీ నుంచి ఇంటికి వచ్చేసరికి భార్య కనిపించలేదు. భార్యకు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చింది. భార్య కోసం పలుచోట్ల గాలించినా ఫలితం లేదు. భార్య అంజలి కనిపించడం లేదని గురువారం రాత్రి భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు



నిర్మాణాలను కూల్చి వేస్తున్న సిబ్బంది

పద్మారావునగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పద్మారావునగర్‌లోని స్కందగిరిలో 1986 లే అవుట్‌లో చాలా మంది వ్యక్తులు స్థలాలు కొనుక్కొని నిర్మాణాలు చేపట్టారు. జీహెచ్‌ఎంసీలో పని చేసే ఓ వ్యక్తి మాత్రం తన పలుకుబడితో స్థలాన్ని కబ్జా చేశాడు. ఇదే రోడ్డులో మరో వ్యక్తి సైతం భవనాన్ని నిర్మించాడు. అపార్టుమెంట్ వాసులు ఎంత అడ్డుపడుతూ వచ్చినా నిర్మాణం చేపట్టాడు. దానికి తోడు స్థలాన్ని అమ్మేందుకు సైతం పూనుకున్నాడు. ప్రస్తుతం ఆ ఉద్యోగి రిటైర్ అయినట్లు సమాచారం. ముప్పై ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యకు హైడ్రా రాకతో పరిష్కారం లభించింది. సెప్టెంబర్ 2024లో హైడ్రాలో ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు, సిబ్బంది, జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది సహకారంతో శుక్రవారం రోడ్డుపై అక్రమ నిర్మాణాలను తొలగించారు. బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి సుస్మిత, హైడ్రా సీఐ ఆదిత్య, నిర్మాణ తొలగింపులను పర్యవేక్షించారు.